# <u>ప్రభుత్వ డిగ్రీ కళాశాల , చేబ్రోలు</u>

## ఆధునిక తెలుగు సాహిత్యం –ప్రపంచీకరణ ప్రభావం

**స్వాగతం : A. రామకృష్ణారావు**

ప్రాచార్యుల తొలిపలుకులు:-- సదస్సు లక్ష్యాలు

ముఖ్య అతిథి :--- భావవీణ సంచిక ఆవిష్కరణ

ముఖ్య అతిథి ప్రసంగం :-- ఆచార్య హేమచంద్రారెడ్డి

What is good time. చిన్నతనంలో తోలుబొమ్మలాట ఒక గొప్ప అనుభూతి. పల్లెలు పూర్తిగా కొత్తగా కనపడుతున్నాయి. నాలుగు దశాబ్దాలుగా మార్పులు, జీవన ప్రమాణాలు పెరిగాయి. భారతీయ నీతిశాస్త్రాలు , భారతీయ వివాహవ్యవస్థ, భారతీయ సంస్కృతి మార్పులకు గురవుతున్న కాలంలో జీవిస్తున్నాం. అంతా భద్రమని అనుకుంటూ ఎంతకాలం జీవిస్తాం .... మార్పును అంగీకరించాల్సినదే. కానీ ఆ మార్పు అభివృద్ధి వైపు అడుగులుపడేలా ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ముందుకు సాగాల్సిన బాధ్యతను గుర్తెరిగి మసలుకోవాలి.

K. గీతమాధవి :--

ప్రపంచీకరణ వలన తెలుగు భాషకు అనేక లాభాలు కలిగాయి. తెలుగు భాషకు voice box , chat box తయారు చేయడానికి ప్రయత్నాలు జరిగాయి. తెలుగు భాష నైపుణ్యాలు ఉన్నవాళ్ళకు google,face book వంటి సాంఘిక మాధ్యమాలలో ఉద్యోగ అవకాశాలు దొరికాయి. M.phil, P.Hd వంటి ఉన్నత విద్యలో అత్యుత్తమ స్థానం కలిగింది. ఇతర భాషలలో ఉన్న శాస్త్రగ్రంథాలను తెలుగు భాషలోకి అనువాదం చేయాలి. ఆదిశగా విద్యార్థి దశనుంచే కృషి చేయాలి. విదేశీయులు కూడా తెలుగు చదవడానికి ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో కంప్యూటరులో తెలుగు వాడకానికి ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలి. రచయితలు తమ సమయంలో కొంతభాగాన్ని తెలుగు భాషా సేవకు అంకితం చేయాలి. ప్రపంచీకరణ ప్రభావంతో వచ్చిన చెడు అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పర్యావరణ విధ్వంసాలు,రైతుల అగచాట్లు ప్రతిబింబించే సాహిత్యం వచ్చింది. ప్రపంచీకరణను ద్వేషిస్తూ ఆగిపోకుండా ప్రత్యామ్నాయాలను వెదుక్కుంటూ ముందుకు సాగిపోవాలి.

విశిష్ఠ అతిథి :-- Dr N. ఈశ్వర రెడ్డిగారు మాట్లాడుతూ

25 సంవత్సరాల పూర్వపు పరిస్థితి బేరీజు వేసుకుంటే ప్రపంచీకరణ వలన ఎవరికి లాభమో, ఎవరికి నష్టమో తెలుస్తుంది. కేబుల్ టి . వి మనయింటికి వచ్చి మన అనుభవాలను పంచుకునే వీలులేని స్థితి మానవ జీవితంలో ప్రపంచీకరణ తెచ్చిన మార్పు. తల్లి బిడ్డలను దగ్గరకు చేర్చలేని స్థితి. మనసులు నింపుకుంటూ సీతాకోకచిలుకల్లాగా ఎగురుతూ మనం గడిపిన రోజులు మళ్ళీ వస్తాయని ఆశిస్తూ .. పచ్చని పొలాలు , భూగర్భ జలాలను నాశనం చేస్తున్నాం. గ్రామీణ మూలాల్ని తెంచే వాతా వరణం తయారవుతుంది. పల్లె తల్లిలా పోషించకపోతే ఊర్లు ధ్వంసమై, పచ్చని పంటలు పండే భూములు స్మశానాలవుతున్నాయి. వూరంతా వెతికితే అక్కడక్కడా కుక్కి మంచాలలో తోడులేని గాజుకళ్ళతో ఎదురుచూసే పరిస్థితులు ప్రపంచీకరణ ప్రభావం పల్లెలపై కూడా ఎలా ప్రసరిస్తుందో తెలుస్తుంది.

## ఆచార్య రెడ్డి శ్యామలగారు:----

ఆర్థిక,సామాజిక,సాంస్కృతిక రంగాలలో వచ్చిన మార్పును అనేక కోణాలలో రచనల ద్వారా ప్రతిపాదించారు. ప్రపంచీకరణ ప్రభావం ప్రత్యక్షంగా ఎక్కడ కనిపించదు, పరోక్షంగా ప్రతిదాని మీద దాని ప్రభావం కనిపిస్తుంది. వస్తువులను వాడుకోవడంపోయి మనిషే ఒక వస్తువుగా మారిపోయాడు. అప్పుల ఊబిలో కూరుకుపోవడం, ఆకలిచావుల్ని తప్పించుకోలేకపోవడం ప్రపంచీకరణ ప్రభావంలో భాగమైంది. ప్రపంచభాషలు విధ్వంసమవుతున్నాయి. 'యూనిసెఫ్' ప్రతి రెండు వారాలకు ఒక భాష మరణిస్తుందని ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా అందరూ మాతృభాషల నుండి ఇంగ్లీషు వైపు ఎక్కువగా ప్రయాణం చేస్తున్నారు. ఇటువంటి నేపథ్యంలో తెలుగు భాషను ఎలా బ్రతికించుకోవాలి, విషయ పరిజ్ఞానాన్ని ఎలా సంపాదించుకోవాలి అనేది ఆలోచించుకోవాలి. అన్ని రంగాలలో తెలుగు భాషను మాట్లాడితే భాష బ్రతుకుతుంది. మన భాషా సంస్కృతుల్ని మనం నిలబెట్టుకోవాలి. తెలుగు వారందరూ తెలుగును ఉపయోగించాలి.

## కీలకోపన్యాసం :-- ఆచార్య మేడిపల్లి రవికుమార్

మనిషికి బలమున్నట్లే బలహీనతలు కూడా ఉంటాయి. మనం బాగుంటే మనకు ప్రపంచం అందంగానే కనబడుతుంది. సమాజం గురించి ఆలోచిస్తే మన చుట్టూ ఒక వ్యవస్థ ఉంది. శాస్త్రవిజ్ఞానాన్ని శాస్త్రజ్ఞులే అర్థం చేసుకోగలరు. అదే విషయాన్ని రచయితలు వ్రాస్తే ఆవిషయం అందరికీ అర్థమవుతుంది. సామ్రాజ్యవాదం మన వ్యవస్థను పతనం చేస్తున్నది. మనల్ని మనకు కాకుండా చేసే క్రమంలో ప్రపంచదేశాల సంస్కృతిని విధ్వంసం చేస్తున్నది. ఈ విషయాన్ని ఒక ఆఫ్రికన్ కవి మాటల్లో

“ వారు మాగూడాలకు రాకముందు మాదగ్గర

భూములున్నాయి, గనులున్నాయి,తోటలున్నాయి

వారు మావద్ధకొచ్చి కళ్ళుమూసుకొని ప్రార్ధన చేయమన్నారు

ప్రార్ధన అనంతరం కళ్ళు తెరిచేప్పటికి

మా చేతుల్లో బైబుల్లు ఉన్నాయి

వారి చేతిలో మా భూములు, గనులు,తోటలున్నాయి.”

ప్రపంచీకరణ విష సంస్కృతికి ఇంతకంటే మంచి ఉదాహరణ అవసరంలేదు. ప్రపంచీకరణలోని మంచిని స్వీకరించి చెడుని వదలగలిగే నేర్పుని అలవరచుకుందాం అని తెలియజేశారు.

## ----రెండవ రోజు సమావేశం----

### విశిష్ట అతిథి:- విస్తాలి శంకరరావుగారు మాట్లాడుతూ

1994 లో వచ్చిన ఆర్ధిక సరళీకరణలు అంతర్జాతీయ వాణిజ్య వ్యవహారాలలో అనేక మార్పులు తీసుకువచ్చాయి. తెలుగు నేల మీద 1995 నాటికే అంటే ఒక్క సంవత్సరంలోనే ప్రపంచీకరణను ప్రతిఘటిస్తూ కవులూ, రచయితలు , మేధావులు అనేక ప్రక్రియల ద్వారా తమ గళాన్ని విన్పించారు. ప్రపంచీకరణ లోని అవకతవకలను కవులు ఎత్తిచూపించారు. తెలుగు కథ మధ్య తరగతి ప్రజల జీవన విధానం, వ్యవసాయం మొదలైన అంశాలను ప్రస్తావించింది. నూతన ఆర్ధిక విధానాలను గురించి తెలియజేస్తూ పాటల రూపంలో గోరేటి వెంకన్న, అందెశ్రీ,జయరాజు,గద్దర్ మొదలైన ప్రజావాగ్గేయకారులు సామాన్య జనంలో కూడా చైతన్యాన్ని కలిగించటానికి ప్రయత్నంచేశారు. కులవృత్తులు ఎలా ధ్వంసం అయ్యాయో పాటిబండ్ల ఆనందరావు ‘పడమటి గాలి’ నాటకం ద్వారా చక్కగా విశదీకరించారు. అంటరానివసంతం,ఐదు హంసలు, నేను-చీకటి వంటి నవలలలో వస్తున్న దళిత చైతన్యాన్ని మనం ఇంకా అందిపుచ్చుకోవలసి ఉందని హితవు పలికారు.

**గౌరవ అతిథి : Dr N. V. కృష్ణారావుగారు** మాట్లాడుతూ

ప్రపంచీకరణ ఒక వరం , ఒక ఫలం ,

ఒక రణం ఒక వ్రణం

ఆకాశం అగాథం అంటూ

“చల్లనొదిలి     కోకో కోలాను,

అమ్మనొదిలి   మమ్మీ” ని  స్వంతం చేసుకునే స్థితికి మనిషి మారిపోతున్నాడని తెలియజేశారు. ప్రాచీనకాలంలో రాజ్య విస్తరణ యుద్ధాల ద్వారా జరిగితే ప్రస్తుతం ప్రపంచీకరణ ద్వారా జరుగుతుంది. కాశ్మీర్ యాపిల్  కన్యకుమారిలో దొరుకుతుంది.అమెరికా  డ్రాగన్ ఫ్రూట్ ఇండియాలో దొరుకుతుంది . ఇదికూడ ప్రపంచీకరణలో భాగమే. అలాగే సంప్రదాయ విద్య ప్రైవేటుపరం అయి కార్పొరేట్ చేతుల్లోకి వెళ్ళింది. వ్యవసాయ రంగంలో కొత్త పద్ధతులు పంట నష్టాలకు దారితీసింది. దేశీయ విత్తనాలు కనుమరుగై పోయాయి. యంత్రాల రాకతో కూలిపనులు కూలిపొయ్యాయి.సరికొత్త భాషలు నేర్చుకునే వీలుకలిగింది. ప్రపంచజ్ఞానం తెలుసుకోగలుగుతున్నాము. కొత్త సంస్కృతులతో స్వంత సంస్కృతి దెబ్బతినింది. పల్లెల్లో రాజకీయ చైతన్యం అంతర్జాతీయ స్థాయిని అందుకొన్నది  అంటూ  ప్రపంచీకరణ యొక్క బహుముఖాలను తేటతెల్లం చేశారు.

**బూసి వెంకటస్వామి గారు** మాట్లాడుతూ

అన్ని  రంగాల మీద ప్రపంచీకరణ చూపిన ప్రభావాన్ని రచయితలు దృశ్య మాలికగా అందించారు. M. D సౌజన్య నాటకాలలో ప్రపంచీకరణ ప్రభావాన్ని తెలియజేస్తున్నాయి. “దేవుడా నీకు దిక్కెవరు?” నాటకం A. V. S. గారిని సినిమా రంగానికి పరిచయం చేసింది. ప్రపంచీకరణ ప్రభావాలు,ఫలితాలు ఎలా ఉన్నా ఆర్థిక సంబంధాల కన్నా మానవసంబంధాలు గొప్పవి. మనందరం వాటిని నిలుపుకోవటానికి ప్రాధాన్యతనిద్దాం అని మానవ సంబంధాల విలువనీ , వాటిని కాపాడుకో వలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

**కొలకలూరి ఆశాజ్యోతి గారు**  మాట్లాడుతూ

ప్రపంచీకరణకు పరాకాష్ఠ కరోన. మనల్ని మనకు దూరం చేసింది. స్మార్ట్ ఫోన్ వ్యక్తిని వ్యక్తికి దూరం చేసింది. మానవసంబంధాలు లేకుండా పోయాయి. కథలకు దూరం చేసింది. 1990 లో P. V. నరసింహ రావు ప్రాంతాల మధ్య సంబంధాలు కల్పిస్తుంది. సాంకేతికతను దుర్వినియోగం చేస్తుంది. వస్తుసేకరణను పెంచింది. సంక్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టబడ్డాము.  వయోభేదం లేకుండా అందరం ఇంటర్నెట్ లోకంలో ఉన్నాం. ప్రపంచ సాహిత్యం ప్రపంచీకరణ తరువాతే అందుబాటులోకి వచ్చింది. ప్రాంతీయ,జాతీయ సాహిత్యాల విలువలు పడిపోతున్నాయి. వలసవాద సాహిత్యం, డయాస్పోరా సాహిత్యం, L.G.B.T సాహిత్యం వంటి కొత్త పోకడలు ప్రపంచీకరణ ప్రభావంతో వచ్చినవే. మన సమాజానికి సహజమైన సామూహిక తత్వం అంతరించి,  ఒంటరితనాన్ని అవహింప చేసుకుంటున్నాం . ఇది మంచి పరిణామం కాదని తెలియపరిచారు.